# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పాఠశాల విద్య
## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
## అభ్యసన ఫలితాలు

**తరగతి : 4** **విషయం : తెలుగు**

### వినడం ఆలోచించి మాట్లాడడం

* ఇతరులు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని తమ ప్రతిస్పందనలు వ్యక్తపరుస్తారు. ప్రశ్నిస్తారు.
* విన్న రచన యొక్క సారాంశాన్ని, ఘటనలు, బొమ్మలు, పాత్రలు, శీర్షిక మున్నగువాటిపై సంభాషిస్తారు / ప్రశ్నిస్తారు. తమ అభిప్రాయం తెలుపుతారు. తెలుసుకున్న విషయంపై తర్కిస్తారు.
* కథ, గేయాలు మరియు ఇతర విషయాలను తమదైన శైలితో, తమ భాషలో చెబుతూ అందులో తమ కథను / అభిప్రాయాన్ని మిళితం చేస్తారు.
* భాషా సూక్ష్మాలను దృష్టిలో ఉంచుకొని తమదైన భాషను ఉపయోగిస్తారు.
* విభిన్న రకాల రచనల (వార్తాపత్రికల ముఖ్య శీర్షికలు, బాలపత్రికలు మొదలగునవి) లో వచ్చిన ప్రాకృతిక, సామాజిక మరియు ఇతర సంవేదనాత్మక అంశాలను తెలుసుకుంటారు. వాటిపై చర్చిస్తారు.
* చదివిన రచనలను తమ అనుభవాలతో జతపరచి వాటి ద్వారా పెల్లుబికిన అనుభూతులను మరియు ఆలోచనలను (మౌఖికంగా/ లిఖిత పూర్వకంగా) వ్యక్తీకరిస్తారు.

### ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం

* చదవడం పట్ల ఆసక్తి చూపుతారు. పఠనాలయం/ గ్రంథాలయంలో తమకు నచ్చిన పుస్తకాలను స్వయంగా ఎంచుకొని చదువుతారు.
* చదివిన రచనల యొక్క సారాంశం, సంఘటనలు, బొమ్మలు, పాత్రలు, శీర్షిక మొదలైన వాటి గురించి సంభాషిస్తారు. ప్రశ్నిస్తారు. తమ అభిప్రాయం తెలుపుతారు. అందుకొరకు తర్కిస్తారు.
* తమ పాఠ్యపుస్తకాల ద్వారా ఇతర రచనలు (బాలసాహిత్యం / వార్తాపత్రికల ముఖ్య శీర్షికలు / బాలపత్రికలు / Hardings/ ప్రచార ఫలకాలు)ను తెలుసుకొని చదువుతారు.

### ఆలోచించి వ్రాయడం

* చదివిన రచనలను తమ అనుభవాలతో జతపరచి వాటి ద్వారా పెల్లుబికిన అనుభూతులను మరియు ఆలోచనలను (మౌఖిక/ లిఖిత) వ్యక్తీకరిస్తారు
* స్వతంత్రంగా లేదా ఉపాధ్యాయుని ద్వారా నిర్దేశించబడిన వ్రాత ప్రక్రియను అర్థంచేసికొని తమ రచనను పరిశీలించుకుంటారు. పాఠకులకు అనుగుణంగా తమ రచనను మార్చుకుంటారు.
* భిన్న పరిస్థితులు మరియు లక్ష్యాలు (బులిటెన్ బోర్డ్ మీద ఉంచబడిన సూచన, వస్తువుల సూచిక, కవిత, కథ, ఉత్తరం మొ॥) అనుగుణంగా వ్రాస్తారు.

### పదజాలం

* పలురకాల రచనలలో వచ్చిన కొత్త పదాలను సందర్భానుసారంగా తెలుసుకొని అర్థాన్ని గ్రహిస్తారు.

### సృజనాత్మకత

* ఏదైనా విషయం మీద రాస్తున్నప్పుడు పదాల సూక్ష్మ అంతరాన్ని తెలిసికొని, పదాలకు తగినవిధంగా ప్రయోగిస్తూ రాస్తారు.
* తమ ఊహాత్మక శక్తితో కథ, కవిత , వర్ణన మొదలగునవి రచిస్తూ భాషలో సృజనాత్మక ప్రయోగాలు చేస్తారు.
* తమ ఊహాత్మక శక్తితో కథ, కవిత , వర్ణన మొదలగునవి రచిస్తూ భాషలో సృజనాత్మక ప్రయోగాలు చేస్తారు.

### ప్రశంస

* స్థాయినిబట్టి ఇతర విషయాలు,వృత్తులు, కళలు మొదలైన (గణితం, విజ్ఞానం, సాంఘికఅధ్యయనం, నృత్యకళ, చికిత్స మొదలైనవి) వాటిలోని పదాలను చదివి ప్రశంసిస్తారు.

### భాషను గురించి తెలుసుకుందాం

* బాషా సూక్ష్మాలను పదాల పునరావృత, సర్వనామం, విశేషణము, లింగము, వచనములను జాగ్రత్తగా ప్రయోగిస్తారు.
* తమ రచనలలో విరామ చిహ్నాలు, పూర్ణ విరామం, స్వల్ప విరామం, ప్రశ్నావాచక చిహ్నాలను జాగ్రత్తగా ఉపయోగిస్తారు.